విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, జులై 2023

అక్రమ నిర్మాణాలపై కౌన్సిల్ రగడ

విశాలాంధ్ర - నంద్యాల : వక్ఫ్ బోర్డు భూములు కబ్జాకు గురైనా మునిసిపల్ అధికారులు అనుసరిస్తున్న తీరుపై శుక్రవారం జరిగిన మున్సిపల్ సదారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీ సభ్యులు సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అజెండా లోని అంశాలను కౌన్సిలర్లు కొన్నింటికి ఆమోదం తెలిపారు. అజెండాలోని రెండు అంశాలపై అధికార పార్టీ కౌన్సిలర్లు రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ బోర్డు భూములు కబ్జాగు గురవుతున్నాయని వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ కట్టడాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు,వక్ఫ్ బోర్డు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ రూముల వేలాలలో పాల్గొన్న వారు తప్పకుండా సాల్వెన్సీ సర్టిఫికెట్లు అందజేయాలని కౌన్సిలర్లు కోరారు. సాల్వెన్సీ సర్టిఫికెట్లు ఉన్న వారినే వేలాల యందు పాల్గొనేలా చేయాలని కొందరు కౌన్సిలర్లు అన్నారు. టెండర్ వేసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కౌన్సిలర్లు కోరారు. పట్టణంలో కుక్కల నిర్మూలన చేపట్టాలని కౌన్సిలర్లు కోరారు. మా వార్డు యందు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ చెత్తను సేకరించే ట్రాక్టర్లు, ఆల్విన్ టక్కులు, మిని ఆటోలు ఎన్ని ఉన్నాయో తెలుపాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఎంఈ రమణమూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి, హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ, వరప్రసాద్ రెడ్డి , డీఈలు జయభారత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మదుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని ముందే గుర్తిస్తున్నాం

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలోని గ్రామాలు, పట్ట ణాలలో కుష్టు వ్యాధి గ్రాస్తులను ముందే గుర్తించి, వారికి సంబంధించిన వైద్యం అందించి జిల్లాలో కుష్టు వ్యాధి వైకల్యం లేని సమాజాన్ని నిర్మిస్తున్నామని జిల్లా కుష్టు వ్యాధి నిరోధక (నిర్ధారణ) వైద్యులు డాక్టర్ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అయ్యలూరు గ్రామంలో గ్రామ సిఎస్ఓ లు సింధూరి, మహేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలో కుష్టు

వ్యాధి నివారణ పై అయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలోని స్థానిక పిహెచ్ సీ వైద్యులు, సిబ్బంది ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే పకడ్బందిగా నిర్వహించారన్నారు.ఈ లక్షణాలు కనబడితే వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించాలని కోరారు. జిల్లాలో 6 మందిని గుర్తించి, ప్రముఖ వైద్యులచే వైద్యం అందించి వారికి మందులను, చికిత్స అందిస్తున్నామన్నారు.ఏఎన్ఎంలు లలిత, తులసి, ఆశాలు మల్లేశ్వరి,హుసేన్ బీ, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గించాలి

విశాలాంధ్ర-డోన్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు అన్నారు. ట్రూ ఆఫ్ పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం డోన్ పట్టణంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందర సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హాజరయ్యారు.ఈ ధర్నా ఉద్దేశించి ఎన్ రంగ నాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం తో రానున్న స్మార్ట్ మీటర్లతో మరో ముప్పును వస్తుందన్నారు. సామాన్యులను దోచి కార్పొరేట్ జేబులు నింపుతున్న సర్కార్ మాట తప్పిన జగన్ ప్రభుత్వం సామాన్యలో నడ్డి విడుస్తుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచుతూ పేదల పైన మొయ్యరాని బారాలు మోపుతూ విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానన్నట్లు రాష్ట్ర ప్రభుత్వంవ్యవహరిస్తోందన్నారు. ఇప్పటివరకు రెండు ,మూడేళ్లకు కరెంటు చార్జీలు పెంచేవారు మోడీ ప్రభుత్వం ఆదేశాలను లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇంకా ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వంపై పోరు తప్పదని,ప్రజలు మరో విద్యుత్తు ఉద్యమానికి సిద్ధం కావాలని వారు అగ్ర వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య మాట్లాడుతూ రాజకీయ అవినీతిపరుల కార్పొరేట్ల పాలకులు కుమ్మక్కైపోయారని, రెండు మూడు రూపాయల కొనవలసిన విద్యుత్తు బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయల కొంటున్నారన్నారు.ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఇప్పుడేమో ఎవరి మాట లెక్కచేయకుండా పెంచుతు పోతున్నారన్నారు. కరెంటు చార్జీలుగా తగ్గించకపోతే మీ ప్రభుత్వాలు కూలిపోతాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్,రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఓబులాపురం నారాయణ, దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కే ప్రభాకర్, ఏఐటిసి నియోజవర్గ అధ్యక్ష,కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, మహిళా సమైక్య నాయకురాలు హసీనా, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, రంగరత్నం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సురేంద్ర, కొండయ్య,రంగస్వామి, సురేషు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పెంచిన విద్యుత్ చార్జీలను, ట్రూ ఆఫ్, సర్ చార్జీలను పూర్తిగా తగ్గించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల పిలుపుమేరకు నంద్యాల సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం విద్యుత్ కార్యాలయ అధికారి డిఈ రమణారెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కె. రామాంజనేయులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రానప్పుడు పాదయాత్రలో తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ప్రజలపై బాదుడే బాదుడని అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో 7 సార్లు విద్యుత్తు భారాలను ప్రజలపై వెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటూ అదానికి ఆదాయం చేకూర్చే విధంగా మరో బాంబు విద్యుత్ వినియోగదారులపై వేయనున్నట్లు, స్మార్ట్ మీటర్లు తెచ్చి మరో 7వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేయనున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని హెచ్చరించారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు కోట్ల ప్రజానీకం తిరగబడే రోజు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు హుస్సేన్నా, ఖలీల్, హబీబ్ బేగ్, మాభాష, సుందరం, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల : విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంట్ బిల్లులను తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు సంబంధిత అధికారులను కోరారు.శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో విద్యుత్ కేంద్రంలోని లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కి , సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గత ప్రభుత్వాలు రెండేళ్లకు మూడేళ్లకు కరెంటు చార్జీలు పెంచే వారిని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మోడీ ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంట్ ఛార్జీలు పెంచడానికి ఆదేశాలు ఇచ్చారని కరెంటు బిల్లులే కాకుండా ఫిక్స్డ్ చార్జీలు కస్టమర్ కేర్ చార్జీలు విద్యుత్ చార్జీలు సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారని ,అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణం అన్నారు .ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీని ఆదాని ప్రారంభించారని తెలిపారు. వ్యవసాయ పంప్స్ చెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తుకు ఎసరు పెట్టబోతున్నారు. 200 యూనిట్ల లోపు వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని మాట చెప్పిన జగన్ మోసం చేశారన్నారు.ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ క్రమంగా నిరుగారిస్తున్నారని తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో భవిష్యత్తులో సీపీఐ ఆధ్వ ర్యంలో జరిగే ఉద్య మాలకు ను నాయకులు చాంద్ బాషా , ముర్తుజావలి, అచ్చన్న ,జలీల్ , తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి- సీపీఐ

బేతంచెర్ల రూరల్ : విద్యుత్చార్జీలను తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పెంచిన విద్యుత్ చార్జిలను తక్షణమే తగ్గించాలని స్థానిక బేతంచెర్ల పట్టణంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన నిరసన చేపట్టారు.ఈ నిరసనకు ముఖ్య అతిథిగా సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్ సుగుణమ్మ హాజరై విద్యుత్ శాఖ ఏడి మధుసూదన్ రెడ్డి,పట్టణ ఏఈ మహబూబ్ వలీలకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి,పట్టణ కార్యదర్శి నాగరాజు,మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మీదేవి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,సిపిఐ ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రసాద్,రాందాస్, శంకర్,రవి, శ్రీకర్ ,మధు,దిలీప్,సతీష్,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఇచ్చిన పిలుపుమేరకు కరెంట్ బిల్లు తగ్గించాలని ఇళ్లకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని కోరుతూ స్థానిక నందికొట్కూరు పట్టణం పటేల్ సెంటర్ నందు సీపీఐ ఆధ్వర్యంలో వినూతన రీతిలో మెడకు ఉరితాడు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురామ మూర్తి ,జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు లు మాట్లాడుతూ జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు బిల్లులు పెంచి పేద మధ్యతరగతిప్రజల నడ్డివిరిచాడన్నారు. కరెంటు బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు కస్టమర్ కేర్ చార్జీలు విద్యుత్ సంకలు సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారన్నారు. ఏఐటీయూసీ నాయకులు ఆటో వీరస్వామి షేక్షావలి నాగేంద్ర జె రాజు ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు చెంచు మధు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాసులు నాయకులు మహానంది వీరేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు మరోసారి సిద్ధమైందని సిపిఐ తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పెంచిన కరెంట్ బిల్లులకు వ్యతిరేకంగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏ ఈ రమేష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ నాలుగేళ్ల జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని అన్నారు. ప్రజలు వినియోగించిన విద్యుత్ బిల్లులు కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ సర్చార్జీలు, విద్యుత్ సుంకం సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే దశల వారి ఆందోళనకు సిద్ధమవుతావని హెచ్చరించారు.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు లల్లు, హసన్, మాభాష, పుల్లయ్య, షేక్షావలి, ఖాదర్ వలీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు కే జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సీపీఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మండల కార్యదర్శి వెంకటేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందని, విద్యుత్ వాడకం బిల్లు కంటే ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలతోపాటు, 2014 నుండి 2019 వరకు విద్యుత్ లావాదేవీలలో వచ్చిన నష్టాలు 2900 కోట్ల రూపాయాలు ప్రతి నెల 36 నెలలు పాటు విద్యుత్ బిల్లుల్లో వేసి ప్రజల పై భారాలు మోపారని అన్నారు.సీపీఐ మండల సహాయ కార్యదర్శి నాగన్న, పట్టణ కార్యదర్శి పి వెంకటేశు, అమాలి, రిక్షా కార్మికులు పెద్ద శ్రీను,రాము,రంగన్న, ఆంజనేయులు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : పెంచిన కరెంట్ బిల్లు వెంటనే తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి కే వెంకట శివుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వెంకట శివుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లో ఏడుసార్లు విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై అనేక భారాలు మోపిందని విమర్శించారు. ఇప్పటికైనా పెంచిన కరెంట్ బిల్లు తగ్గించకపోతే భవిష్యత్తులో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో భీమలింగం, శ్రీరాములు పాల్గొన్నారు.

బనగానపల్లి : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ట్రూ అప్ చార్జీలను ఎత్తివేయాలని కోరుతూ బనగానపల్లె విద్యుత్ కార్యాలయాన్ని సీపీఐ మండల కార్యదర్శి ఆవుల సుబ్బారెడ్డి అధ్యక్షతన ముట్టడించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ క్రమంగా నిరుగారిస్తున్నారని తక్షణమే విద్యుత్ చర్యలు తగ్గించాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.సీపీఐ నాయకులు శివ, నాగయ్య, ఇమాములు, రంగయ్య, సుబ్రహ్మణ్యం, కుల్లాయప్ప. హుస్సేన్ భాష, మదిలేటి, పెద్దన్న రామచంద్రుడు, లింగంపూడి మదిలేటి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీ ప్రజా నాట్యమండలి సమావేశం

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : ఏపీ ప్రజా నాట్యమండలి జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయం నందు శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు బాల ఓబయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివయ్య, వాసులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఇన్చార్జిరాధాకృష్ణులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

తల్లుల ఖాతాలోకి అమ్మ ఒడి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : విద్యార్థుల తల్లుల ఖాతాలోకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నగదు జమ చేశారని, వాటిని విద్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంఈఓ.సోమ శేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేస్తోందని,వాటిలో నాడు నేడు, పాఠశాలలోమౌలిక వసతులు వంటి ఎన్నో విప్లవాత్మక మార్పులు చేస్తోందని,వాటిని విద్యార్థులు అలవర్చుకోని ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండవ ఎంఈఓ జనార్ధన్ గౌడ్, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, నాగరాజు, ఉర్దూ కమిటీ సభ్యులు మూర్తుజావలి, ఉర్దూ ఫైనాన్స్ కమిటీ సభ్యులు వైస్ ఖాజా, సిఆర్పిలు సురేష్, ఆచారి, నాగ శేషుడు, రంగ స్వామి, కిషోర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

జెసిఎస్ మున్సిపాలిటీ ఇంచార్జ్గా అబుబక్కర్

విశాలాంధ్ర- నందికొట్కూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీయస్ మండల ఇంచార్జ్ లను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.శాప్ చైర్మన్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో జేసీయస్ నందికొట్కూరు పట్టణ మున్సిపాలిటీ ఇంచార్జిగా అబుబక్కర్ ను నియమించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.పార్టీ తనకిచ్చిన బాధ్యతను కర్తవ్యంగా భావించి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజకవర్గంలో తన సత్తాను చాటుతుందని తెలియజేశారు.

భూ సర్వేలో సర్పంచ్ సంధ్యారాణి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలోఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ భూ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు డి రాజమోహన్ రెడ్డి కృష్ణాపురం గ్రామ సర్పంచ్ సంధ్యారాణి ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీ రెడ్డి మరియు కార్యకర్తలు. ఈ పైలెట్ భూ సర్వే ఆర్టిఓ ఆత్మకూర్ ఎమ్మార్వో ఆర్ ఐ మండల సర్వేర్లు అధికారులు సచివాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

యాగంటి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - బనగానపల్లి: మండలంలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి హుండీ లెక్కించినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి తెలిపారు. ఆరు నెలలు రెండు రోజులు కాలానికి సంబంధించి 35,93,974 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. బంగారం, వెండి ఏమీ లేదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి పి హరిచంద్ర రెడ్డి, పోలీస్ అధికారులు, కెనరా బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం హుండీ లెక్కింపు ద్వారా 20,72, 234 రూపాయల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. ఈఓ రామకృష్ణ మాట్లాడుతూ ఆరు గ్రాముల బంగారం, ఒక కేజీ 505 గ్రాముల వెండి వచ్చిందన్నారు.గత మార్చి 27వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు ఈ హుండీ లెక్కించడం జరిగిందన్నారు. నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శశి కుమార్ ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, శివరామిరెడ్డి,మిలటరీ సుబ్బారెడ్డి,నంద్యాల సేవా సంఘం బంగారయ్య,ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వలు త్వరగా తీయండి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలో శుక్రవారం జరిగిన కౌన్సిలర్స్ సమావేశం వాడి వేడిగా జరిగింది.చైర్మన్ చలం రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు హుసేన్ బి, ముబీనా,నంద్యాల కుమారి,తదితరులు తమ తమ వార్డుల్లో ఎన్ని సార్లు సమావేశం దృష్టి కి తీసుకొచ్చినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నట్లుగా వారి సమస్యలను కౌన్సిల్ దృష్టి కి తీసుకొచ్చారు. వాటిలో ముఖ్యంగా 4,5,6 వార్డుల్లో మురుగు కాల్వలు తీయడం లేదని,రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని,15 రోజులకొసారి నీళ్లు వస్తున్నాయని తెలపడంతో చైర్మన్ చలం రెడ్డి,కమిషనర్ రమేష్ బాబులు కలగజేసుకొని చాలా సమస్యలు సమసిపోయాయని,వి త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అధికారులు శేఖర్, వెంకటేష్ నాయక్, శ్రీదేవి,సురేష్,రాజేష్ తదితరులు పాల్గొనగా కౌన్సిల్ సభ్యులు చింతా నాగిరెడ్డి,మధు కుమార్,నాగ వెంకటేశ్వర్లు,పోలూరుఆదిలక్ష్మీ, అంజి, రామ గోపాల్, ఎల్లయ్య,బి. సుశీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష పేరుతో ప్రజలకు వంద శాతం పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై మీడియా సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ఈ కార్యక్రమం జూలై 1 నుంచి ప్రారంభం కానుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి , ఆళ్లగడ్డ టౌన్ వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గోట్లూర్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి, గంగుల రామిరెడ్డి, బత్తుల కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ట్రైనింగ్ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు శ్రీశైలం మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుల ట్రైనింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్ చేశారు. 2022 విద్యా సంవత్సరములో ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు టీచింగ్ అట్ రైట్ లెవెల్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది.ఆ ట్రైనింగ్ కు సంబంధించి ఒక్కొక్క ఉపాధ్యాయునికి 780 రూపాయల ప్రకారం ఆత్మకూరు,శ్రీశైలం మండలాలకు సంబంధించిన ఎస్.జీ.టి ఉపాధ్యాయులు 153 మందితో అక్విటెన్స్ లో ముందుగానే సంతకాలు చేయించుకుని, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 1,20,000 వేల రూపాయల డబ్బులు ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి వాడుకొని ఇంతవరకు ఇవ్వలేదని,ఉపాధ్యాయుల ట్రైనింగ్ డబ్బులు వాడుకోవడం చాలా సిగ్గుచేటని, పవిత్రమైన విద్యాశాఖలో ఒక అధికారిగా పని చేస్తూ అవినీతికి పాల్పడడం చాలా దుర్మార్గ మని, కొంతమంది ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీ అయ్యారు, కొంతమంది ప్రమోషన్ పొందారు. కావున ఉపాధ్యాయులకు సంబంధించిన ట్రైనింగ్ డబ్బులు వెంటనే వారి వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని,లేని యెడల జూలై మొదటి వారంలో బాధితులతో కలిసి ఆత్మకూరు ఎంఆర్సి కార్యాలయం ముందు ధర్నాలు,నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అధికారులు జోక్యం చేసుకొని ఉపాధ్యా యుల ట్రైనింగ్ డబ్బులు వెంటనే చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు మీఇంటికి

విశాలాంధ్ర - మిడుతూరు : పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు మీ ఇంటికే వస్తాయని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని,నాగలూటి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చదివి వినిపిస్తూ అవ్వ బాగున్నావా... తాతయ్య పెన్షన్ వస్తుందా.. అమ్మ అమ్మఒడి పడిందా... అక్క వైఎస్ఆర్ చేయూత అందిందా అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భవతులకు, తల్లులకు గుడ్లు, వైయస్ఆర్ కిట్టు అందే విధంగా చూడాలని వారికి సూచించారు. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య , ఇళ్లస్థలాలు , విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలపై అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. గ్రామంలోని వృద్ధ మహిళలకు ఆర్థర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. నాగ శేషాచల రెడ్డి ,తహాశీల్దార్ ప్రకాష్ బాబు, వ్యవసాయ అధికారి పీరు నాయక్ , ఈవో ఆర్డీ ఫక్రుద్దీన్ , విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి కుమార్, ఏపీవో జయంతి ,వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఇనాయత్ తుల్లా, కడుమూరు గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘంలో జరగకుండా నందికొట్కూరు పట్టణ ఎస్ఐ ఎన్.వి రమణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

లయన్స్ జిల్లా గవర్నర్‌కు సన్మానం

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : 2023 - 24 సంవత్సరానికి గాను 316జె లయన్స్ జిల్లా గవర్నర్గా నూతనంగా ఎంపికైన నాగేశ్వరరావు యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ ఫోర్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ సిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్లు లయన్ డాక్టర్ బాల మద్దయ్య, లయన్ దుర్గా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది పాటు లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృత ంగా చేపట్టాలన్నారు. భవాని లయన్, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, శివరాం గౌడ్ ,రత్న ప్రసాద్, శ్రీనివాస్ బోస్, ప్రభాకర్ గిరి, డాక్టర్ రాహుల్, వెంకట రామయ్యలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ధర్నా నిర్వ హించి,వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కరువై, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.తాగునీరు లేక బాటిళ్ల,వాటర్ ప్యాకెట్లను తదితర వాటితో నీళ్ళను తెచ్చుకుంటున్నారని అన్నారు. బాత్రూమ్‌లు లేక బయటకు వెళ్లే పరి స్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా తరగతి గదులు శిథిలా వస్థకు చేరుకున్నాయని, నాడు-నేడు పథకంలో కేవలం కొన్ని మాత్రమే ఎంపిక చేశారని, ఎంపిక చేసిన వాటిలో కూడా అరకొరగా పూర్తి చేశారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని,వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. లెక్చరర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థులకు భోజనం అందించే వారని,ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని,గ్రామీణ ప్రాంత విద్యార్థులు కడుపులు మాడ్చుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని,మధ్యాహ్న భోజన పథ కాన్ని పునఃప్రారంభించాలని,లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు,నవదీప్, వినయ్, జయకృష్ణ, గోవర్ధన్,వలి,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్సుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప,నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ లు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డ్స్ సి.ఎస్.ఓ ఉమాపతి నాయుడుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఏజెన్సీ కాంట్రాక్టర్లకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని అన్నారు. దీంతో సెక్యూరిటీ గార్డ్స్ వారి కుటుంబ పోషణకు , పిల్లల చదువులకు ఇంటి అద్దెలకు అనేక ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. చిన్న చిన్న కారణాల చేత సెక్యూరిటీ గార్డ్స్ ఆలస్యంగా వస్తే వీధుల్లోకి హాజరు కావద్దని చెబుతున్నారన్నారు. యాజమాన్యాలు స్పందించి పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలని, బకాయి ఉన్న పిఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాకు జమ చేయాలని, ప్రతినెలా ఐదవ తేదీ జీతాలు చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు నైట్ డ్యూటీలో రెస్ట్ అవర్స్ ఇవ్వాలని, అకారణంగా చిన్నచిన్న కారణాలతో సెక్యూరిటీ గార్ల యొక్క విధులకు ఆటంకం కలిగించరాదన్నారు. మహిళా సెక్యూరిటీ గార్లకు మెటర్నటీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజ శేఖర్, ప్రణీత్, నాయకులు రాజు,చిన్నరాజు బాలన్న,నవీన్, భాస్కర్, రాజశేఖర్,రమణయ్య,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కౌతాళం : మంత్రాలయంలో జూలై4,5,6 తేదీలలో జరుగు శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, సహాయ కార్యదర్శి విజయేంద్ర థామస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాల వద్ద శిక్షణా తరగతుల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా విధానాల వలన విద్యార్థులు చాలా నష్టపోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి విద్య రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరం అన్నారు. దీంతో చిన్న మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింద న్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాల కాక పాత విధానాలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయక కొనుగోలు చేయాలని సూచించడం చాలా విచారకరమన్నారు. అందుకోసం మంత్రాలయంలో జరుగు శిక్షణా తరగతులకు మేధావులు, విద్యా వంతులు, నాయకులు తరలి వస్తున్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరైదేశంలో, రాష్ట్రంలో విద్య విధానం అమలును తెలుసుకోవాల్సినఅవసరంఉందన్నారు.నాయకులుఉపేంద్ర,గురు రామ్మూర్తి, ఆంజనేయులు,అల్లాప్రకాష్,హుస్సేన్ విద్యార్థులు హాజరయ్యారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర- పత్తికొండ : పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి రిజర్వాయర్ వద్ద తాగునీటి సమస్య పరిష్కారానికి భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు 3.01 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి నిత్యం రెండు మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసి పంపిణీ చేసే సామర్థ్యంతో ఫిల్టర్ బెడ్, పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు.పట్టణంలోని సుమారు 13,000 కుటుంబాలకు ప్రతి ఇంటికి తాగునీటి కులాయి వేయించి శుద్ధ జలం పంపిణీ చేసే విధంగా కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, కొత్తపల్లి, పందికోనసర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ఇన్సూరెన్స్‌లో తప్పులుంటే ఫిర్యాదించండి

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని రైతులం 2022 ఖరీఫ్ సీజన్ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ జాబితాను శుక్రవారం మండల వ్యవసాయాధికారి ఆనంద్ విడుదల చేశారు. మండల అధికారి ఆనంద్ మాట్లాడుతూ జాబితాలు ఏమైనా తప్పులు దొర్లి ఉంటే రైతులు ఆర్బీకి సిబ్బందికి వ్యవసాయ అధికారికి ఫిర్యాదించాలని విజ్ఞప్తి చేశారు .అర్హుల జాబితాను ప్రకటించామని సోషల్ ఆడి ద్వారా ఆమోదిస్తామని అన్నారు. జడ్పిటిసి,ఎంపీపీ ఏఈఓ ,ఆర్ వి కె సిబ్బంది మండల వ్యవసాయ అడ్వైజర్ కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

బిటి నాయుడు ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - కోడుమూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని వాల్మీకులను గుర్తించి, గౌరవించి టీడీపీ జిల్లా అధ్యక్షులుగా బీటి నాయుడును ఎంపిక చేయడం పట్ల కోడుమూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, టీడీపీ టౌన్ అధ్యక్షులు బిపి ఎల్లప్పనా యుడు, గోరంట్ల తిరుమల నాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకుల చిరకాల కోరిక అయిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం నెరవేస్తారని వారు ఆకాంక్షించారు. బీటీ నాయుడు ఎంపిక పట్ల వారంతా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు ఐదేళ్లలో ఎటువంటి విద్యుత్ చార్జీలు పెంచనని స్పష్టంగా చెప్పారని, ఆ తర్వాత మాట తప్పి 4 ఏళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలను మోసం చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నరసింహ, ఎస్‌యూసిఐ నాయకులు నాగన్నలు ఘాటుగా విమర్శించారు. సర్దుబాటు పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం కర్నూల్ విద్యుత్ భవన్ ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐఈ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడులు నాయకత్వం వహించారు. ఆందోళనలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వామపక్ష నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కర్నూల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఉమాపతికి అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను ఒకేసారి కాకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా అప్పుడప్పుడు దశల వారీగా పెంచుతూ రూ 35వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలపై మోపారని దుయ్యబట్టారు. స్మార్ట్ మీటర్ల పేరుతో మరో 16 వేల కోట్ల రూపాయల భారాన్ని రైతాంగం, ప్రజలపై మోపడానికి సీఎం జగన్ రెడ్డి యత్నిస్తున్నారని ఆరోపించారు. ఇంధనం, ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరుతో వాడిన కరెంటు కన్నా అదనంగా రెండింతల చార్జీలను మోపి ప్రజల ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడం దారుణం అన్నారు. నగదు బదిలీ పేరుతో రైతులను మభ్యపెట్టి వారికి ఇస్తున్న ఉచిత విద్యుత్తును తొలగించే కుట్ర జరుగుతుందని ఆయన ఆరోపించారు.స్మార్ట్ మీటర్లు, ఇంధనం, ట్రూ అప్ సర్దుబాటు పేరుతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలన్నారు. లేని పక్షంలో వైయస్ జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ వైయస్ జగన్ తన వ్యక్తిగత కేసులు,కొత్త అప్పులు, అదనపు నిధుల కోస మే ప్రధాని ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ట్రూ అప్ సర్దుబాటు పేరుతో వసూలు చేస్తున్న అదనపు విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతా మని ఆయన హెచ్చరించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సిపిఎం సీనియర్ మహిళా నాయకురాలు నిర్మలమ్మ, సిపిఎం నాయకులు రాజ శేఖర్, సీపీఐ నాయకులు నాగరాజు, సి.మహేష్ శ్రీనివాసరావు, బీసన్నలు పాల్గొన్నారు.

పత్తికొండ : ట్రూ అప్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ విద్యుత్తు శాఖ ఏడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల పేరుతో సామాన్య ప్రజలపై భారంపడే విధంగా సీఎం జగన్ విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం జగన్ మోకరిల్లారని, విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ నారాయణస్వామి నాయక్ కు వినతి పత్రం సమర్పించారు.సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగినసిపిఐ, సిపిఎం, మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, గురుదాస్, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, నెట్టికంటయ్య, గుండు భాష, నజీర్, జోహార పురం కాశి, సుంకన్న, కాశీ విశ్వనాథ్, నరసన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్. : పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని కోడుమూరు మండల సీపీఐ కార్యదర్శి బి రాజు అన్నారు. శుక్రవారం సి బెళగల్ సీపీఐ నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి బి రాజు హాజరై మాట్లాడుతూ పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని సీపీఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సి.బెళగల్ లోని అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రదర్శనగా బయలుదేరి సబ్ స్టేషన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వామపక్ష నాయకులు సబ్ స్టేషన్ ఏఈ సుకుమార్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సి.బెళగల్ సిపిఎం నాయకులు కాజా, బుజ్జి, హనుమంతు, జైలు సిపిఐ నాయకులు శేషు, నాగరాజు, వెంకటేష్, దుబ్బన్న, బి రాముడు తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ చార్జీలపై ఆందోళనలో భాగంగా కొలిమిగుండ్ల విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి శివ బాలకృష్ణ పాల్గొని ధర్నా నుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు కుల్లాయి స్వామి,కొలిమిగుండ్ల సీపీఐ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, శ్రీనివాసులు, వెంకటయ్య, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు సీపీఐ, సిపిఎం,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐవైఎఫ్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి డివిజనల్ ఎలక్ట్రికల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు అజయ్ బాబు,ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్,సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఈరన్న,లక్ష్మన్న, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మల్లికార్జున, మనెమ్మ,ఎంకప్ప మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు రైతులకు ఉరితాడుగా స్మార్ట్ మీటర్లు,ట్రూ ఆప్ చార్జీలు వివిధ రకాల వసూళ్లకు పాల్పడడం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసేందుకే ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని విమర్శించారు. సీపీఐ,సిపిఎం మండల కార్యదర్శి కలుబావిరాజు, లింగన్న, సీపీఐ పట్టణ, మండల సహాయ కార్యదర్శిలు లక్ష్మీనారాయణ,విజయ్, కుమార స్వామి, నాయకులు హనుమంతు గంగ న్న,నాగరాజు,గుడిసె ఈరన్న, ఎల్లప్ప,సిద్ధలింగ, కరెంట్ ఈరన్,తమ్మారెడ్డి, ఓబి నాగరాజు,వెంకన్న,గిరి మల్లప్ప, రమేష్, రంజిత్ గౌడ్, నాయకులు దస్తగిరి,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వీరేష్ వెంకటేష్‌పిడిఎస్యునాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

హెూళగుంద : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు.హెూళగుంద విద్యుత్ సబ్‌స్టేషన్ ముందుశుక్రవారం ఆందోళన చేసి విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. సీపీఐ కాలనీ సహకార్యదర్శి సలాం సాబ్ రైతు సంఘం నాయకుడు కృష్ణ ఆటో సంఘం నాయకులు శివన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసం హరించుకోవాలంటూ శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో పెద్దకడబూరు లోని స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్నాను ఉద్దేశంచి సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడు తూ విద్యుత్ చార్జీల భారం - స్మార్ట్ మీటర్ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను నిలువునా మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, డివైఎఫ్ఐ నాయకులు దేవదాసు,నాయకులు సర్దార్ పటేల్,శివ, హనుమంతు, మదర్ సాబ్, బసవరాజు, సునీల్, వంపాపతి పాల్గొన్నారు.

ఆస్పరి : ప్రభుత్వం ట్రూ అఫ్ ఛార్జీలు, సర్ ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఎం నాయకులు బాలకృష్ణ, రంగస్వామి లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,, సిపిఎం నాయకులు మాణిక్యప్ప,చిన్న మల్లేష్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : ఉమ్మడి వామపక్షాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు సీపీఐ -సీపీఎం పార్టీలు దేవనకొండ టర్నింగ్ లోగల విద్యుత్ కార్యాలయం దగ్గర సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సీపీఐ - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే మద్దిలేటి శెట్టి ,బి వీరశేఖర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెంచినటువంటి కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఐ -సీపీఎం మండల నాయకులు యూసుఫ్ అశోక్ అశోక్,భాష, సుల్తాన్,దస్తగిరి, రమేష్, శ్రీనివాసులు, రషీద్, నాగరాజు, మధు, దస్తగిరి, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

వెల్దుర్తి రూరల్ : విద్యుత్ చార్జీలు పెంపుదలను నిరసిస్తూ వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం హైవే లో ఉన్న విద్యుత్ శాఖఏఈ వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేసే పద్ధతిలో పాలనసాగిస్తున్నారని, రాజ్యాంగం ద్వారా అందుతున్న దళిత, గిరిజన, పేదవిద్యార్థులకు, నిరుద్యోగులకు, కార్మికుల కుఉన్న రాయి తీలు,ప్రోత్సాహకాలు, హక్కులకు భంగం కలిగే లాచేసి, భారాలు మాత్రం అందరిపైనా వేస్తున్నారని, నేడు మరల విద్యుత్ చార్జీలు పెంచడంతో రుజువైందని, ఈ చర్యలపై, ప్రజలు ప్రతిఘటించాలని సీపీఐ కార్యదర్శికృష్ణపిలుపునిచ్చారు.టిడిపి,కాంగ్రెస్,సీపీఐకార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరం : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్,అన్నారు. శుక్రవారం రాష్ట్ర సమితి పిలుపు మేరకు నందవరం లో స్థానిక విద్యుత్తు సబ్ స్టేషన్ దగ్గర దార్నా కార్యక్రం చేపట్టారు.విద్యుత్ ఏఈ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర రెడ్డి, ముని, విజయ్ కుమార్, రామలింగడు, ఈరన్న ,మల్లేష్ ,తిమ్మప్ప, నాగరాజు, హనుమంతు, రైతులు పాల్గొన్నారు.

కోడుమూరు : వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఐ , సిపిఎం రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి ఈరన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మధులు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు,సిపిఎం మండల కార్యదర్శి గపూర్ లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు ఏళ్ళ కాలంలో ట్రూ ఆఫ్ చార్జీలు,ఇంధన ఫ్రి కట్ చార్జీలు,సబ్ చార్జీలు సబ్ మీటర్ల పేర్లతో ఇప్పటి వరకే ప్రజలపై దశలవారీగా 51కోట్ల రూపాయలు ప్రజల పైన భారం మోపిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిమ్మప్ప మద్దిలేటి, ఓబులేసు,ఉరుకుందు, వీరేంద్ర, వీరన్న,హమాలి సంఘం నాయకులు సుంకన్న, మణి,మద్దిలేటి హమాలి సంఘం నాయకులు, ఆటోయూనియన్ నాయకులు,సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు : ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, మండల కార్యదర్శి రామాంజనేయులు, సిపిఎం నాయకులు నారాయణస్వామి లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ డిఏఈ కాశ్రయాలయం ముందు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వామపక్ష ల ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా నినాదాలతో వెళ్లారు. సిపిఐ, సీపీఎం నాయకులు మునిస్వామి,రాజు, బాషా, క్రిష్ణ, ఈశ్వర్ గౌడ్, ఈరన్న, మైన, గోవర్ధన్, షేకున్ విఠల్, వీరేష్ లు పాల్గొన్నారు.

గోనెగండ్ల : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మండల కార్యదర్శి కుర్వ నాగప్పలు,అన్నారు. శుక్రవారం రాష్ట్ర సమితి పిలుపు మేరకు గోనెగండ్ల లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర ధార్నా కార్యక్రమం చేపట్టారు.తహశీల్దార్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. గోపాల్, హనుమంతు,చారు నాగేష్, ఉరుకుందు,నరసింహులు,ఈరన్న, నాగేష్,రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ సామాన్య పేద ప్రజలపై అధిక భారాలు మోపడం జరుగుతుందని పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు, ట్రూఆఫ్, చార్జీలు అధిక లోడ్ చార్జీలను ఉపసంహరించుకొని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ను రద్దు చేయాలని వామపక్షపార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మినూర్ పట్టణం నందు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నుండి కళ్లకు గంతులు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అంబేద్కర్ విగ్రహం ధర్నా చేయడం జరిగి ంది. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్ర మానికి అఖిలపక్ష పార్టీ నాయకులు పంపన్న గౌడ్, రామాంజనేయులు, రాజు, సుందర్ రాజ్, మల్లికార్జున, ఖదీర్, ఆదెన్న, ఏసోపు, మాల నరసన్న, బతకన్నా, రామాంజనేయులు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బీటీ చిన్నన్న, బాలరాజు, సత్తన్న,రాముడు, ప్రసాద్, కెసి జబ్బర్,ఏసోబ, రంగస్వామి గౌడ్, కొండయ్య చౌదరి, అనీఫ్,మల్లికార్జున,బజారి,మిఠాయినర్సింలు,ఆంటోనీ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.